ఘనంగా సంక్రాంతి సంబురాలు

సత్తుపల్లి: ఇంటిముందు ముగ్గులు వేస్తున్న మహిళలు

సత్తుపల్లి, జనవరి 15: తెలుగువారి ప్రధాన పండుగ అయిన సంక్రాంతి, కనుమ పండుగను మంగళ, బుధవారాల్లో మండల, పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని తమ ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం నూతన వస్త్రాలు ధరించి మామిడి తోరణాలతో ఇళ్లను అలంకరించారు. యువకులు, చిన్నారులు గాలి పటాలతో సందడి చేశారు. మరోపక్క సంస్కృతి, సాంప్రదాయాలు అద్దం పట్టేలా హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో అలరించారు. మూడు రోజుల పాటు కొత్త అల్లుళ్లు, బంధుమిత్రులతో పల్లెలన్నీ కళకళలాడాయి.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం: బచ్చోడులో ముగ్గులు వేస్తున్న మహిళలు

తిరుమలాయపాలెం, జనవరి 15: మండలంలోని పలు గ్రామాల్లో మంగళ, బుధవారాల్లో సంక్రాంతి, కనుమ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకుమజామునే ఇళ్ల ఎదుట రంగవళ్లులు దిద్ది గెబ్బెమ్మలను పెట్టారు. పలు గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కొణిజర్ల: మాట్లాడుతున్న రమణ

కొణిజర్ల, జనవరి 15: ఐద్వా ఆధ్వర్యంలో మండలంలోని తీగలబంజర గ్రామంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అనంతరం మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కట్టా విజయ, దండా వెంకటనర్సమ్మ, దుగ్గినేని నాగమణి, వడ్డె సుమలత, బానోత్ ఝాన్సీ, మాజీ సర్పంచ్ షేక్ అఫ్జల్‌బీ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో..

మాట్లాడుతున్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

బోనకల్లు, జనవరి 15: మండలంలోని మోటమర్రి గ్రామంలో తాళ్లూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు టీడీపీ పార్లమెంట్ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోజడ్ల పుల్లారావు, డీసీసీబీ మాజీడైరెక్టర్ బోజడ్ల అప్పారావు, నాయకులు తాళ్లూరి సుబ్బారావు, తాళ్లూరి రమేశ్, తాళ్లూరి హరీశ్‌బాబు పాల్గొన్నారు.

కబడ్డీ, ముగ్గుల పోటీలు

ఎర్రుపాలెం, జనవరి 15: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో వివేకానంద యూత్ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎర్రుపాలెంలో మండలస్థాయి కబడ్డీ, రంగవల్లుల పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బొగ్గుల శ్రీనివాసరెడ్డి, యరలకోటారెడ్డి, బొగ్గుల వెంకటనర్సిరెడ్డి,శీలం మురళీకృష్ణారెడ్డి, గుర్రాల అంకాలరెడ్డి, తుపాకుల సతీశ్, ముసునూరి బాలకృష్ణ, ఆలయ పూజారీ చంద్రశేఖర్‌శర్మ, కోదండ ఆలయ చైర్మన్ పుల్లారెడ్డి, లుక్యా తదితరులు పాల్గొన్నారు.

సాలెబంజరలో క్రీడా పోటీలు

కొణిజర్ల, జనవరి15: పీవైఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మండలంలోని సాలెబంజర గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. పేర్కొన్నారు. మహిళ క్రీడాకారులకు పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షురాలు కోల స్వప్న పోటీలను ప్రారంభించారు. అనంతరం బానోత్ రమేశ్ అధ్యక్షతన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో షేక్ ఖాసీం, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా ఉపేందర్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వైరా సబ్‌డివిజన్ నాయకులు ఆంగోతు భాష, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు బానోత్ కిషన్, నాయకులు బీ.సైదా, బీ.లచ్చన్న, ఎల్.రాజా, ప్రవీణ్, సాగర్, ఈశ్వర్, పవన్, అలేఖ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

పీఎస్బీ వాడకంతో నేల సారవంతం

పీఎస్బీ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఏఈవో శిరిణ్మయి

రఘునాథపాలెం, జనవరి15 : పాస్పరస్ సాల్యూబులైజింగ్ బ్యాక్టీరియా(పీఎస్బీ) వాడకంతో నేల సారవంతంగా మారుతుందని ఏఈవో సాయి శిరిణ్మయి రైతులకు సూచించారు. బుధవారం వీ వెంకటాయపాలెం గ్రామంలోని రైతువేదికలో జాతీయ ఆహారభద్రత పథకంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎస్బీ వ్యవసాయానికి కమతాల్లో మట్టి ఆరోగ్యానికి కీలకపాత్ర పోషిస్తాయని సూచించారు. ఈ సందర్భంగా క్లస్టర్ పరిధిలోని వరి, అపరాలు పండించే రైతులకు 50శాతం సబ్సిడీతో పీఎస్బీ ప్యాకెట్లను అందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

INDUSIND BANK LTD.
COMMERCIAL VECHILE FOR SALE
1).TS28TA8903 BAJAJ RE DIESELBS6-2021, 2).TS28TB2153 BAJAJ RE CNG BS6-2023, 3). TG28T0305- APE LD BS6- 2023, 4). TS28TB2158- APE CITY CNG- 2023, 5). TS28TB1273-BAJAJ MAXIMA C- 2023, 6). TS28TB0387- BAJAJ RE CNG- 2023, 7). TS04UE4759-BAJAJ RE CNG-2023, 8). TS28TB1923-BAJAJ RE CNG-2023
Cell:7337394783
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

ముదిగొండ: మాట్లాడుతున్న డీపీవో ఆశాలత, బోనకల్లు: మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ విజయభాస్కర్‌రెడ్డి, తిరుమలాయపాలెంలో ప్రత్యేకాధికారి పుల్లయ్య

ముదిగొండ, జనవరి15: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డీపీవో ఆశాలత అన్నారు. బుధవారం ముదిగొండలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీక భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరాలని అన్నారు. ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి ఎంపీవో కార్యాలయానికి పంపించాలని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలనీ ఎలాంటి వివాదాలకు తావివ్వద్దని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంఈవో రమణయ్య, ఎంపీవో వాల్మీకి కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

ఎర్రుపాలెం: సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

బోనకల్లు, జనవరి 15: రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతుభరోసా లబ్ధిదారుల ఎంపికను జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కార్మిక శాఖ అధికారి, మండల స్పెషలాఫీసర్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రైతు వేదికలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 22 వరకు గ్రామాల్లో లబ్ధిదారుల గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులను అధికారులే ప్రజల దగ్గర్నుంచి స్వీకరించాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత నివేదికను జిల్లా అధికారులకు పంపించాలని సూచించారు. పథకాల కోసం గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని, పథకాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ప్రజలు గ్రామసభల్లో తెలపాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఏవో పసులూరి వినయ్‌కుమార్, ఎంపీవో వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, జనవరి 26: ఈ నెల 26న ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలకు అర్హులైన వారిని లబ్ధిదారులుగా గుర్తించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య తెలిపారు. బుధవారం తిరుమలాయపాలెం రైతు వేదికలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో లబ్ధిదారుల జాబితాను ఆమోదింపచేసి మండలానికి పంపాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో సీలార్ సాహెచ్, తహసీల్దార్ రామకృష్ణ, ఏవో సీతారామిరెడ్డి, ఎంపీవో సూర్యనారాయణ, ఏపీవో నర్సింహారావు, డీటీ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

వేంసూరులో..

వేంసూరు, జనవరి 15: ఈ నెల 26 నుంచి ప్రభుత్వం అర్హులైన వారికి నాలుగు పథకాలు అందించనున్న నేపథ్యంలో స్థానిక రైతువేదికలో తహసీల్దార్ ఎంఏ రాజు అధ్యక్షతన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 21, 22, 23 తేదీల్లో గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఏవో రామ్మోహన్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం, జనవరి 15: మండలంలోని మీనవోలు రైతువేదికలో మండలస్థాయి సమావేశానికి మండల ప్రత్యేక అధికారి, డీఎంవో అలీం అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు సర్వే గురించి వివరించారు. సమావేశంలో అధికారులు, సిబ్బంది, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, సీసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంపై మంత్రి తుమ్మల ఆరా

ఖమ్మం వ్యవసాయం, జనవరి 15: ఖమ్మం నగర వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. మార్కెటింగ్, ఫైర్, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. తగిన విధంగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం, జనవరి 15 : ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ సబ్‌స్టేషన్‌లో గురువారం ఉదయం 9 నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టూటౌన్ ఏఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎంవీనగర్ ఫీడర్‌లో విద్యుత్ లైన్‌లకు తగిలే చెట్లకొమ్మలు కొట్టడం కోసం సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వివేకానందనగర్, రమణగుట్ట ఏరియా, రాపర్తినగర్ హెచ్‌పీ పెట్రోల్‌బంక్ బ్యాక్‌సైడ్ ఏరియాలో గల వినియోగదారులు సహకరించాలని కోరారు.

108 వాహనం తనిఖీ

108లో తనిఖీ చేస్తున్న భూమా నాగేంద్ర

కొణిజర్ల, జనవరి 15: కొణిజర్ల 108 విధుల్లో భాగంగా ఉద్యోగుల పనితీరు, పరికరాల పనితీరుపై బుధవారం ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేంద్ర పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆయన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కొత్తపల్లి సతీశ్, పైలెట్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఆంధ్రాకు తరలిన పందెంరాయుళ్లు

మధిర: ఆంధ్రలో పందెం కోళ్లతో తెలంగాణ నాయకులు, సత్తుపల్లి: పోట్లాడుకుంటున్న పందెం కోళ్లు

కోడి పందేల వద్ద రూ.లక్షల్లో బెట్టింగ్

సత్తుపల్లి/ మధిర, జనవరి 15: సంక్రాంతి సందర్భంగా సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లోని చాలామంది పందెం రాయుళ్లు ఆంధ్రాకు తరలివెళ్లారు. కోడిపందేలపై తెలంగాణలో నిషేధం ఉండడంతో పండుగ మూడు రోజులపాటు వారు సరిహద్దులోని ఆంధ్రా ప్రాంతాలకు వెళ్లారు. కోడిపందేలకు ఆంధ్రప్రదేశ్‌లో నిషేధం లేకపోవడం, పైగా వారికి అది ఆనవాయితీ కావడం వంటి కారణాలతో సంక్రాంతి పండుగ రోజుల్లో అక్కడ పెద్ద ఎత్తున కోడిపందేలను నిర్వహిస్తుంటారు. దీంతో సత్తుపల్లి నియోజకవర్గంలోని పందెం రాయుళ్లు సరిహద్దునే ఉన్న ఆంధ్రాలోని తిరువూరు నూజివీడు, చాటరాయి, చింతలపుడి, జీలుగుమల్లి, వేలేరుపాడు, గుడివాడ, గన్నవరం తదితర ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో వెళ్లారు. కొందరు పందేల్లో పాల్గొన్నారు. మరికొందరు పందేలు వీక్షించారు. కాగా, ఈ కోడి పందేల వద్ద రూ.లక్షల్లో బెట్టింగ్ పెట్టినట్లు అక్కడికి వెళ్లిన వారు చర్చించుకుంటున్నారు. కాగా, మధిర నియోజకవర్గంలోని ఆంధ్రా సరిహద్దులో ఉన్న పందెం రాయుళ్లు ఎన్టీఆర్ జిల్లాలోని మర్సుమల్లి, ఊటుకూరు, పెనుగంచిప్రోలు, వత్సవాయి, చిల్లకల్లు తదితర గ్రామాలకు వెళ్లారు.

దల్లేవాల్‌కు మద్దతుగా రైతుల సంఘీభావ దీక్ష

సంఘీభావ దీక్షలో కూర్చున్న రైతులు

వైరాటౌన్, జనవరి1: చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కోసం 50 రోజుల నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతునేత జగ్జిత్‌సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా మండలంలోని గొల్లెనపాడులో బుధవారం రైతులు సామూహిక రైతుదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ దలైవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే అందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రధాని మోదీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వల్ల ప్రైవేటు వ్యవసాయ మార్కెట్లకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు దివాళా తీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, ఆళ్ళ శ్రీనివాసరావు, వెంపటి రాజా, చంద్ర ప్రసాద్, చంద్ర రామ్, రాజేంద్రప్రసాద్, ఆళ్ళ రాంబాబు, వెంపటి వెంకట్రావు, నల్లమోతు రాజబాబు, అమరనేని సాంబశివరావు, కంచర్ల శ్రీనివాసరావు, బలబంతుల కృష్ణ, చంద్ర నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

గీతకార్మికుడికి ఆర్థికసాయం


తిరుపతిరావును పరామర్శిస్తున్న డాక్టర్ రాజశేఖర్, నాయకులు

బోనకల్లు, జనవరి 15: మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మంద తిరుపతిరావు కల్లు గీస్తుండగా తాటిచెట్టుపై నుంచి కిందపడి వెన్నముకకు గాయమై మంచానికి పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న జాగృతి ఫౌండేషన్ చైర్మన్, జాగృతి హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ వైద్యుడు కేసగాని రాజశేఖర్ బుధవారం తిరుపతిరావును పరామర్శించి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, నాయకులు అమరగాని వెంకన్న, తోడేటి దుర్గాప్రసాద్, కుక్కల నాగేశ్వరరావు, బెల్లంకొండ శరత్, సంపెట వాసు, బుర్రి నాగేశ్వరరావు, మరీదు నాగేశ్వరరావు, పోతగాని పుల్లారావు, ఉపేందర్, మందా కృష్ణారావు పాల్గొన్నారు.

బోనస్ పేరుతో రైతులను మోసం చేసిన ప్రభుత్వం

మాట్లాడుతున్న న్యూడమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆకునూరి మధు

తిరుమలాయపాలెం, జనవరి 15: బోనస్ పేరుతో గిట్టుబాటు ధర కల్పించకుండ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సీపీఐ(ఎంఎల్ న్యూడమోక్రసీ) రాష్ట్ర నాయకుడు ఆకునూరి మధు అన్నారు. బుధవారం మండలంలోని కాకరవాయిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయనట్లయితే తమ పార్టీ ఉద్యమాలు చేపడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మందుల రాజేంద్రప్రసాద్, వెంకటరామిరెడ్డి, గొర్రెపాటి రమేశ్, విప్లవకుమార్, బ్రహ్మచారి, వీరస్వామి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి ఆరెంపుల దర్గా ఉర్సు ఉత్సవాలు

మాట్లాడుతున్న ఉర్సు నిర్వాహకులు

ఖమ్మం రూరల్, జనవరి 15: మండలంలోని ఆరెంపుల గ్రామంలో ఉన్న హజరత్ సయ్యద్ యాఖూబ్ షావలీ దర్గాలో గురు, శుక్రవారాల్లో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ముతవల్లీలు(ఉర్సు నిర్వాహకులు) మహ్మద్ నసీర్, షేక్ దావూద్ తెలిపారు. బుధవారం దర్గాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తొలిరోజు గురువారం రాత్రి 8:00గంటలకు ఆరెంపుల గ్రామంలోని ముతవల్లి ఇంటినుంచి గంధం కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. శుక్రవారం రాత్రి 9:00 గంటలకు ముతవల్లి ఇంటి నుంచి ఖందిల్ (దీపారాధన) తీసుకుని ఆరెంపుల, బారుగూడెంలో ఊరేగింపు ఉంటుందన్నారు. అదేరాత్రి దర్గాలో ఖవ్వాలీ ప్రోగ్రాం ఉంటుందన్నారు. చివరి రోజు శనివారం ఉదయం 5:00 గంటలకు ఖందిల్ దర్గాకు తీసుకువస్తారని వారు పేర్కొన్నారు. ఉర్సు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఖమ్మం బస్టాండ్ నుంచి అరెంపులకు మూడురోజుల పాటు ఆర్టీసీ అధికారుల సహకారంతో ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. సమావేశంలో ముత్తవల్లీలు ఎండీ ఆరాఫత్, ఎండీ అర్ఫాన్, అబ్బాస్, ఖాజా, బారుగూడెం మాజీ సర్పంచ్ పల్లెర్ల పండయ్య, దాసా వీరమాళి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో మకరజ్యోతి దర్శనం

స్వామివారి ఆభరణాలకు ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

మధిర, జనవరి 15: మధిర పట్టణంలోని లడకబజార్‌లో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి మకరజ్యోతి దర్శనం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని తిలకించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తొలుత స్వామి అభరణాలను ఊరేగింపు నిర్వహించి ఆలయానికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చౌటపల్లి లిఫ్ట్ నీరు విడుదల

నీటిని పరిశీలిస్తున్న రైతులు

కూసుమంచి, జనవరి 15: మండలంలోని చౌటపల్లి, బోడియాతండా, పూర్యాతండా రైతులకు అందించే లిఫ్ట్ మరమ్మతులు పూర్తి కావడంతో మంగళవారం ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేశారు. లిఫ్ట్ పని చేయక నీరు రాక ఇబ్బందులు పడుతున్నామని రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి సమస్యను వివరించారు. స్పందించిన మంత్రి సంక్రాంతి వరకు నీటిని ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారు. లిఫ్ట్‌కు మరమ్మతులు చేయించి సంక్రాంతి పండుగ రోజు నీటిని వదిలారు. కార్యక్రమంలో కందాళ రవి, బోడా వీరన్న, మక్క రామకృష్ణ, గండు రామన్న, తుర్కా వెంకన్న, గుర్రాల వెంకన్న, రాజు పాల్గొన్నారు.

భూమి లేని పేదలకు కూలిబంధు ఇవ్వాలి

సత్తుపల్లి టౌన్, జనవరి 15: భూమిలేని పేదలను గ్రామసభల ద్వారా గుర్తించి అర్హులైన ప్రతిఒక్కరికీ కూలీబంధు పథకం ద్వారా రూ.12వేలు ఇవ్వాలని బీకేఎంయూ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 30 నుంచి 40 శాతం మందికి ఉపాధిహామీ కార్డులు లేవని, ఉపాధిహామీ కార్డుకు బంధుకు లింక్ పెట్టడం ద్వారా అనేక మంది భూమిలేని నిరుద కూలీలు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో సైతం వ్యవసాయ కూలీలను వార్డుల వారీగా గ్రామసభ నిర్వహించి భూమిలేని వ్యవసాయ కూలీలను గుర్తించి వారందరికీ కూలీబంధు పథకం అమలు చేయాలని కోరారు. కూలీబంధు పథకం విధివిధానాలపై వ్యవసాయ కూలీసంఘాల ప్రతినిధులతో చర్చించి ఖరారు చేయాలన్నారు.

రేకుల ఇంటికి రూ.9 వేలు ఇంటి పన్ను

కొణిజర్ల, జనవరి 15: రేకుల ఇంటికి ఏకంగా రూ.9 వేలు ఇంటి పన్ను వేశారు పంచాయతీ అధికారులు. కొణిజర్ల గ్రామానికి చెందిన షేక్ నాగుల్‌షరీఫ్‌కు గ్రామంలో 144 చదరపు అడుగుల స్థలం కలదు. గతంలో ఆ స్థలంలో పూరిల్లు ఉండగా ప్రస్తుతం దానిలో రేకులషెడ్డు నిర్మించుకున్నాడు. ఇంటికి ఈ పంచాయతీ సిటిజన్ సర్వీస్‌లో ట్యాక్స్ అంచనా వేయించగా రూ.378 అని వచ్చింది. పన్ను కడదామని పంచాయతీ కార్యాలయానికి వెళ్తే మీ ఇంటికి రూ.8,979 ట్యాక్స్ కట్టాలని పంచాయతీ సిబ్బంది చెప్పారు. అదేంటని అడిగితే కట్టాల్సిందేనని సిబ్బంది చెప్పారు. ఈ విషయమై నాగుల్‌షరీఫ్ బుధవారం డీపీవో ఆశాలతకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేసి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరాడు.

సురేందర్‌రెడ్డికి పలువురి నివాళి

కొణిజర్ల, జనవరి15: మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ కార్యకర్త, ఏఐవైఎఫ్ నాయకుడు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి (33) అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, సోదరుడు, తల్లిదండ్రులు ఉన్నారు. సురేందర్‌రెడ్డి భౌతికకాయాన్ని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏనుగు వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, నాయకులు మోదుగు చిన్నవెంకటి, అచ్చన శ్రీనివాసరావు, కొనకంచి రామారావు, వేమిరెడ్డి రాంరెడ్డి, గూడూరు నర్సిరెడ్డి, తదితరులు సందర్శించి నివాళి అర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

ఖమ్మం రూరల్, జనవరి 15: మండలంలోని వెంకటగిరి క్రాస్ రోడ్డు సమీపంలో నిర్మాణ ప్రదేశంలో చెట్టుకు ఉరేసుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వెలుగుచూసింది. స్థానికుల కథనం ప్రకారం.. వెంకటగిరి ఏరియాకు చెందిన ఓర్సు లక్ష్మి (33) వెంకటగిరి ప్రాంతంలో నిర్మాణ ప్రదేశంలోని వేపచెట్టుకు ఉరి వేసుకుంది. అటువైపు వెళ్లిన కొందరు వ్యక్తులు.. ఈ అంశాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఖమ్మం రూరల్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. అయితే లక్ష్మీ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.